


# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,4 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## స్టీల్ ప్లాంట్ కార్మికులు
# ఆందోళనలో లేరు

- ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ కాస్తా 'దగాకోరు' పార్టీగా మారింది
- దోచుకున్న సొమ్ము పంచుకోవడంలో వచ్చిన తగాదాలే కవిత వివాదానికి కారణం
- మీడియా ముఖాముఖిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వ్యాఖ్యలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సారథ్యం యాత్ర లక్ష్యం పార్టీ బలోపేతం, అణగారిన వర్గాలకు చేయూత అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ అన్నారు. ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. వివిధ వర్గాల ప్రజలను,పార్టీకార్యకర్తలను నేరుగా కలవడమే సారథ్యం యాత్ర ముఖ్య ఉద్దేశ్యమనిఅన్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. అణగారిన, గుర్తింపులేని వర్గాల వారికి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని మాధవ్ తెలిపారు. పార్టీని అభివృద్ధి చేయడానికి ఒక రోడ్ మ్యాప్ రూపొందించుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు.? స్టీల్‌ప్లాంట్ విషయంలో కార్మికులు ఎవరూ ఆందోళనలో లేరని ,కొంత మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా పుట్టి,దగాకోరు పార్టీగా మారిందనిఆయన విమర్శించారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని ఎదగాలని చూసిందని పేర్కొన్నారు. ఉద్యమపార్టీగా వచ్చిన వారు దోచుకున్న సొత్తును కుటుంబం పంచుకోవడంలో వచ్చిన తగాదాలే కవిత ఇష్యూ అని మాధవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కైకలూరుఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,నిర్మల కిషోర్,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ,జిల్లాఅధ్యక్షులు విక్రమ్ కిషోర్, సుధాకర్ కృష్ణ, శరణాల మాలతీ రాణి,కారంకి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎరువుల
# కొరత లేకుండా చర్యలు

- సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరుమేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ,అక్రమ తరలింపులపై ప్రత్యేకనిఘా పెట్టి పారదర్శకంగా ఎరువుల సరఫరాకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరతా రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒక లక్ష్యం మేరకు అన్ని జిల్లాలో ఎరువులనుఅందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 94వేల 892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఆధార్ ద్వారా ఏ రైతుకు ఏ మేరకు యూరియా అవసరమో ఆ మేరకు ఎరువులు అందిస్తున్నామన్నారు. ఏలూరు నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలో ఎరువుల సరఫరా వివరాలను వివరించారు. ఏలూరుజిల్లాలో ముందస్తుగా తీసుకున్న చర్యలు కారణంగా ఎరువుల లభ్యతకు ఎటువంటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు .ఖరీఫ్ సీజనుకు గాను జిల్లాలో గల ఎరువులు విక్రయదారులు అందరితో సమావేశము నిర్వహించి, ఎరువులు అమ్మకములపై తగు సూచనలు జారీ చేయడం జరిగిందని,నిరంతర పర్యవేక్షణలో జిల్లా లో మునుపెన్నడూలేనివిధముగా రైతులందరికీ ఎరువులు సక్రమముగా అందించుట జరుగుచున్నదన్నారు. ఖరీఫ్ సీజనుకు మొత్తము ఎరువులు 1,18,402 అవసరం కాగా వీటిలో 33,776 మెట్రిక టన్నులు యూరియా అవసరము కాగాఇప్పటివరకు 28,414 మెట్రికటన్నులు సరఫరా జరిగిందన్నారు .ప్రస్తుతము 1293 టన్నులు యూరియా జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. సెప్టెంబర్ మాసమునకు ఇంతవరకు వెయ్యి టన్నులు యూరియా జిల్లాకు రాగా,మరో 2500 టన్నులు రానున్నదన్నారు. ఎరువులలో 70 శాతం ప్రభుత్వం ద్వారా అంటే ప్రభుత్వానికి చెందిన 96 సొసైటీలు, 11.డి.సి.ఎం.ఎస్. కౌంటర్ల ద్వారా, మిగిలిన 30 శాతం ప్రైవేటు డీలర్ల ద్వారా పగడ్బందీగా పంపిణీ చేయుట జరుగుతున్నదన్నారు.

## వేగవంతంగా జల
# జీవన్ మిషన్ పనులు

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంమేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ అండ్ జల జీవన్ మిషన్ అమలు, నిర్వహణ పై బుధవారం దేశ ఢిల్లీ నుంచి డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యుఎస్ అధికారి బి.వి.గిరి,తదితరులు పాల్గొన్నారు.డి డబ్ల్యు ఎం ఎస్ సెక్రటరీ మాట్లాడుతూ మాట్లాడుతూ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో రెండు నీటి స్వచ్ఛత పరీక్షల ల్యాబ్లు ఉన్నాయని, ఒక్కదానికి మాత్రమే ఎన్ఎ బి ఎల్ గుర్తింపు ఉన్నదని, రెండవ ల్యాబ్ కి కూడా గుర్తింపుకు దరఖాస్తు చేయాలని సూచించారు. డిస్ట్రిక్ వాటర్ శానిటేషన్ మిషన్ పేరిట కొత్తడాష్ బోర్డునుఅందుబాటులో తీసుకొచ్చిందని, డేటా అప్డేషన్‌పై పీపీటీద్వారా వివరించారు. జెజెఎం, స్వచ్ఛభారత్

- తరువాయి 2లో..





## శోభాయాత్రలో
# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ బుధవారం ఏలూరులో సారథ్యం యాత్ర నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాధవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ?అనంతరం పాత బస్టాండ్ సెంటర్ నుండి జూట్ మిల్లు వరకు భారీ పాదయాత్ర (శోభాయాత్ర) నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాలో యాత్రకు మాధవ్ రావటంతో జిల్లా నలుమూలల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శోభాయాత్ర కి మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ శోభాయాత్ర లో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, బిజెపి ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, నిర్మల కిషోర్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బిజెపి నాయకులు కే.జ్యోతి శేఖర్ కృష్ణ, ఇందుకూరి అశోక్ చక్రవర్తి, నరేంద్ర ప్రకాష్, మాలతి రాణి, కట్నేని కృష్ణ ప్రసాద్, నగరపాటి సత్యనారాయణ, గాది రాంబాబు, గుమ్మడి చైతన్య, కోటప్రోలు కృష్ణ, బాడిత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం ఘటనలపై
## ఎంపీ పుట్టా మహేష్ కుమార్
# ఆగ్రహం

- ఎమ్మార్పీ ఉల్లంఘనలపై కఠిన చర్యలకు ఆదేశం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో ఇటీవల మళ్లీ కల్తీ మద్యం కేసులు వెలుగు చూడటంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో జంగారెడ్డి గూడెం ప్రాంతంలో కల్తీ మద్యం బయటపడిన సంగతి తెలిసిందే. తాజాగా కొన్ని గ్రామాలలో కల్తీ మద్యం అమ్ముతున్న విషయం తన దృష్టికి రాగా, దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులతో మాట్లాడారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు కనిపించినా,కల్తీ మద్యం అమ్ముతున్నట్లు తెలిసినా సహించేది లేదన్నారు. జిల్లాను కల్తీ మద్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీ కోరారు. ఎక్కడైనా బెల్టు షాపు గుర్తిస్తే వారికి మద్యం సరఫరా చేసిన మద్యం షాపు

- తరువాయి 2లో..

# వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్రం పెద్దపీట

– బిల్లా భవన్ హోటల్ వద్ద జరిగిన 'చాయ్ పే చర్చ' లో మాధవ్




ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను అనుసంధానించి వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువస్తామని,

ఈ విషయంపై త్వరలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రకటన చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. సారథ్యం యాత్రలో భాగంగా బుధవారం ఉదయం ఏలూరు బిల్లా భవన్ హోటల్ వద్ద జరిగిన 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో పివిఎన్ మాధవ్ పాల్గొని స్థానికులతో కలసి టి తాగి పలు విషయాలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యా ప్తంగా జూట్ ఉత్పత్తులు ప్రమాదంలో ఉన్నాయని, ఏలూరులోని జూట్ పరిశ్రమ మూతపడటం ప్లాస్టిక్ మిక్స్ ఉత్పత్తుల వల్ల సంప్రదాయ జూట్ పరిశ్రమకు నష్టాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ పరిశ్రమను ఆదుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు పెద్దపీట వేస్తోందని మాధవ్ అన్నారు. వరి నుండి తారును తయారు చేసే ప్రయోగాత్మక ప్రాజెక్ట్ గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించినప్పుడు, ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారని,ఆ దిశగా ఆలోచన చేస్తామని చెప్పారని ఆయన వివరించారు. పామాయిల్, కోకో, కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఏలూరు నిమ్మ మార్కెట్‌కు ప్రసిద్ధి అని, అందువల్ల ఇక్కడ నిమ్మకాయల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మాధవ్ సూచిం చారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితోనే తాను ఈ సారథ్యం యాత్ర చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ,జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్,ఏపీ ఆర్టీసీ జోనల్ చైర్మన్, జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.జ్యోతి శేఖర్ కృష్ణ, బిజెపి జిల్లా ఇంచార్జ్ నరేంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కె.జగ్గవరంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన 'జయ్యవరపు'



టి.నర్సాపురం,మేజర్ న్యూస్: మండలంలోని కె.జగ్గవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయ్యవరపు శ్రీరామ మూర్తి స్మార్ట్ కార్డులను మహిళలకు, రేషన్ హోల్డర్లకు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా జయ్యవరపు మాట్లాడుతూ స్మాట్ కార్డుల వల్ల రేషన్ దుకాణాల్లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం లేకుండా డిజిటల్ కోడ్ తో స్మార్ట్ కార్డు ఉంటుందని అన్నారు.రేషన్ వేగవంతంగా పంపిణీ చేయడానికి చాలా ఉపయోగం ఉంటుందన్నారు.ఈ కార్డు ద్వారా రేషన్ రాష్ట్రంలో ఎక్కడైనా సులువుగా తీసుకెళ్లే మార్గం ఉంటుందని ప్రభుత్వం చేపట్టేస్మార్ట్ కార్డ్ వ్యవస్థను ప్రజలంతా ఉపయోగించుకోవా లన్నారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గవరం ఉపసర్పంచ్ భీమవరపు జగన్మోహన్రావు, జయ్యవరపు వెంకటేశ్వరరావు,బొందలపాటి సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ సిబ్బందితోపాటు తెలుగుదేశ పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి పెద్దలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడే వారికి సీఎం సహాయనిధి సంజీవని

– శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)




ఏలూరు,మేజర్‌న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పంపిణీ చేశారు. 22 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే వారికి సీఎం సహాయనిధి సంజీవని వంటిదన్నారు. 22 మంది లబ్ధిదారులకు రూ.8,58 లక్షల విలువైన చెక్కులను అందజేశామన్నారు. రూ.10.50 లక్షలు విలువ చేసే రెండు ఎల్వోసీలను అందించామన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,తదితరులు పాల్గొన్నారు.

# టేక్ హోమ్ రేషన్ పంపిణీని ఖచ్చితంగా పాటించాలి : జేసి





ఏలూరు,మేజర్ న్యూస్ : మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం బాల సంజీవని కార్యక్రమాలపై జిల్లా స్థాయి,ఐ.టి.డి.ఏ. స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు జాయింట్ కలెక్టర్ ,ఎస్ఎన్పి కమిటీ చైర్ పర్సన్ పి.ధాత్రిరెడ్డి వారి అధ్యక్షతన జరిగింది. ప్రాజెక్ట్ స్థాయిలో, అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, సకాలంలో డెలివరీ,జవాబు దారీతనం ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపివోలను ఆదేశించారు. గుడ్లు, కిట్లు, పాల సరఫరా స్థితి మరియు నాణ్యతను సమీక్షించారు. ప్రతీ నెలా గుడ్లు,బాల సంజీవని కిట్లు ,పాల మూడు గోడౌన్ లను పి.డి.,సి.డి .పి.ఓ.లు సందర్శించి, సందర్శన రిమార్కులను గోడౌన్ నందు ఉంచిన రిజిస్టర్ నందు నమోదు చేయాలన్నారు. సరఫరా చేయబడిన కోడిగుడ్ల కలర్ స్టాంపింగ్ కలిగి ఉండాలని,

సాంద్రత, తాజాదనం తెలుసుకొనుటకు కోడిగుడ్లను నీటిలో వేసి నాయిడ నిర్ధారించాలన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్, సి.డి.పి.ఓ.లు తప్పనిసరిగా ప్రతీ అంగన్వాడి సెంటర్ ను సందర్శించాలని,ఆహార పంపిణీ మార్గ దర్శకాలను,నాణ్యతా ప్రమాణాల ను సందర్శన సమయంలో పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్,ఐసిడిఎస్ పిడి పి.శారద,జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామ మూర్తి,డిఎస్వో విల్సన్, సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా జల జీవన్ మిషన్ పనులు

మొదటిపేజి తరువాయి

డేటాను ఎప్పటికప్పుడు బి డబ్ల్యు ఎస్ ఎం నందు నమోదు చేయాలని సూచించారు.

డి డబ్ల్యు ఎస్ ఎం,దిశ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సంబంధిత మినిట్స్ ను వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. జెజెఎం వెబ్సైట్లో త్రాగునీటి వసతులు కల్పించిన పాఠశాలలు,అంగన్వాడీల డేటా వ్యత్యాసంగా చూపిస్తున్నదని డిడబ్ల్యుఎంఎస్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లారు.

# కల్తీ మద్యం ఘటనలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆగ్రహం

మొదటిపేజి తరువాయి

వారి లైసెన్స్ కూడా రద్దు చేయాలని ఎంపీ ఆదేశించారు.దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు మద్యం అమ్మేవారిపై కూడా దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. తక్కువ నాణ్యత ఉండే మద్యం తీసుకువచ్చి, అధిక ధర ఉండే బ్రాండ్ల సీసాలలో నింపి కొన్ని చోట్ల సరఫరా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అటువంటివారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

కల్తీ మద్యం వెనుక ఎంత పెద్ద స్థాయి వ్యక్తులు ఉన్నా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. తన పార్లమెంట్ పరిధిలో ఎక్కడా మద్యం అక్రమాలు జరగడానికి వీల్లేదని, మరోసారి ఇలాంటి ఘటనలు తన దృష్టికి వస్తే, మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని, ఉదాసీనంగా వ్యవహరించే ఉన్నతాధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దీనిపై స్పందించిన జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్. అన్ని చోట్లా తనిఖీలు చేపడుతున్నామని, అక్రమాలు, కల్తీ విక్రయాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో లోకమంతా సుభిక్షంగా ఉండాలి

– ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్ష



ఏలూరు,మేజర్ న్యూస్: శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయతో లోకమంతా సుభిక్షంగా ఉండాలనీ ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు.ఆర్ఆర్ పేటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో 24వ పవిత్రోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 5వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాల్లో బుధవారం రెండోరోజు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజా చార్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పవిత్రాలను శిరస్సులపై ఉంచి కోవెల ప్రదక్షిణను నిర్వహించారు. అనంతరం పవిత్రాలను స్వామివారికి సమర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ స్వామివారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు, నగర ప్రముఖులు పాలడుగు రమాదేవి, మాజీ ధర్మకర్త ఈతకోట శ్రీనివాసరావు, ఆలయ ఈవో నల్లూరి సతీష్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ పిలారిశెట్టి సంధ్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ఇవ్వాల్సిందే



– టీ నర్సాపురం గ్రీన్ ఫీల్డ్ హైవేపై రైతులు రాస్తారోకో

**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్ :** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ఇవ్వాల్సిందేనని గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో టీ నర్సాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేపై బుధవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు.గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పరిశీలనకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్, హైవే అధికారులు, రోడ్డు నిర్మాణ సంస్థ బెకం కంపెనీ ప్రతినిధులు బృందం పరిశీలనకు వచ్చారు. టీ నర్సాపురం మండలంలోని టీ నర్సాపురం, గురువాయిగూడెం, ఏపుగుంట, మధ్యాహ్నపువారి గూడెం వెంకటాపురం, బొర్రంపాలెం తదితర గ్రామాలు వద్ద భూ నిర్వాసిత రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అన్నిచోట్ల సమస్యలు రైతులు చెప్పడంతో నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్,గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వెదుళ్ళ నాగేశ్వరరావు, లింగారెడ్డి శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, బొంతు మురళి తదితరులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్లు గ్రావెల్ రోడ్లుగా నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలన తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక పంటలు తెచ్చుకునే అవకాశం రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.టీ.నర్సాపురం 112వ అండర్ పాస్ వద్ద సర్వీస్ రోడ్ గుండా వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు.

## సహకార సంఘాలలో అందుబాటులో యూరియా



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి అగిరిపల్లి, ఈదులగూడెం కృష్ణవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో బుధవారం సహకార సంఘాల ద్వారా యూరియా రైతులకు పంపిణీకి అందుబాటులో వున్నదని మండల వ్యవసాయ అధికారి జె భవానితెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈదులగూడెం సహకార సంఘం లో 11.250 మెట్రిక్ టన్నులు, కృష్ణవరం సహకార సంఘం లో 11.250 మెట్రిక్ టన్నులు, ఆగిరిపల్లి సహకార సంఘం లో 11.000 మెట్రిక్ టన్నులు,మన గ్రోమోర్ సెంటర్ లో 15.000 మెట్రిక్ టన్నులు మొత్తం కలిపి 48.500 మెట్రిక్ టన్నుల యూరియా ఆగిరిపల్లి మండలము లో అందుబాటులో ఉందని అన్నారు. అడవినెక్కలం, ఈదర సహకార సంఘాలలో గురువారం నుండి యూరియా అందుబాటులో ఉంటుందని,రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ఈ నాలుగు కేంద్రాల్లో యూరియా పంపిణీ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి జె.భవాని,ఈదులగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ ఈలప్రోలు శ్రీనివాసరావు, సంఘం సి ఈ వో జాలిపర్తి శ్రీనివాసరావు, అగిరిపల్లి, కృష్ణవరం సహకార సంఘాల సిఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేత సోమయ్యతోనే పట్టణ కార్మికులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి.సోమయ్య నాయకత్వంలోనే ఉంటామని జంగారెడ్డిగూడెం పట్టణ మున్సిపల్ కార్మికులు 60 మంది ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం రేలంగి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ ఆఫీసు వద్ద జరిగింది. సమావేశం నిర్ణయాలను వారు పత్రికలకు తెలిపారు. ఇటీవల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులైన బి.సోమయ్యను సిపిఎం పార్టీ, సిఐటియు సంఘాలు నాయకులు అక్రమంగా బయటకు పంపించారని యూనియన్ అధ్యక్షులు రేలంగి నాగరాజు,కార్యదర్శి వేల్పుల రాజు తెలిపారు. సోమయ్యని అక్రమంగా తొలగించినందుకు నిరసనగా ఏలూరు మున్సిపల్ కార్మికులు 600 మంది సోమయ్యతో పాటే నడిచారని,జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్మికులు 60 మంది కూడా ఆయనతో పాటే నడవాలని నిర్ణయిం చుకున్నామని తెలిపారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ,21 వేల కనీస వేతనాలు, సెలవులు వగైరా సౌకర్యాలు అన్ని అమలు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మణ్, జి. వెంకటేష్, పి.పెంటయ్య,వి.ప్రసాద్ పి.గౌయ్యమ్మ, డి.మంగమ్మ,డి.రాజు, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పటిష్టత కోసమే గ్రామ కమిటీలు



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** పార్టీ పటిష్టతను పెంపొందించడం కోసమే క్రింది స్థాయి నుంచి గ్రామ కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు తెలిపారు. మండలంలోని మేడపాడు గ్రామంలో బుధవారం ఆ పార్టీ గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం పార్టీ బలోపేతం సంస్థాగత అంశాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు కవురు గోపి,గుడాల సురేష్,కుక్కల బాలచంద్రన్, గుర్రాల వెంకట్రావు,గంధం సత్య కీర్తి,అడబాల రాము,వీరన్న యు.గణపతి,వీ.వెంకటేశ్వరరావు,యు. ఆంజనేయులు,కె.సూరిబాబు, ఎస్. యేసు రత్నం ఎం వీరన్న యు.గణపతి ఏ శ్రీను పి సత్యనారాయణ, జి ఆంజనేయులు బి రామ్మోహన్ పి రాంబాబు సిహెచ్. నాగరాజు వీ. వసంతం తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ముందస్తు గురుపూజోత్సవం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్ వీఆర్ఏ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ముందస్తు గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి 2 శర్మ తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. సమాజ నిర్మాతలుగా భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా ఉన్న ఉపాధ్యాయులందరికీ ముందస్తు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో అమూల్యమైనటువంటిది ఈనాడు సమాజంలో ఉపాధ్యాయుల పట్ల ఉన్నటువంటి సమాజ వైఖరిని.ఉపాధ్యాయ వృత్తిలో ఉండేటువంటి బాధ్యతలను తెలియజేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా అర్హత పొందడం అంటే అది చాలా కష్టసాధ్యమైనటువంటి విషయం అన్నారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవాని ప్రసాద్ దాతలు దాతలు ద్వారా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేశారని,అనంతరం పిఎంసి చైర్మన్ కరణం పాపారావు.తల్లి దండ్రులందరూ ఉపాధ్యాయులను శాలువాలుతో పూలమాలలతో పండ్లతో ఘనంగా సత్కరించారు.

## ఆలమూరు ఎంపీటీసీ పలివెల ఆశాలత తండ్రి ప్రసాద్ అకాల మరణం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఆలమూరు ఎంపీటీసీ పలివెల ఆశాలత తండ్రి రాపాక ప్రసాద్ మంగళవారం అకాల మరణం చెందడంతో ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా బుధవారం పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు), మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు,పలువురు సర్పంచులు ఆశాలత ప్రేమ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆయనతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు కూడా హాజరై కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆశాలత తండ్రి మరణం గ్రామానికి పెద్ద లోటుఅని, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# బిజెపి 'సారథ్యం' సభకు తరలిన బిజెపి శ్రేణులు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఏలూరులో నిర్వహించిన సారథ్యం సభ విజయవంతమైందని బిజెపి సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ తెలిపారు. బుధవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) ఆధ్వర్యంలో జరిగిన సారథ్యం సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా మండలం నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు వెళ్లారని బిజెపి సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా సారథ్యం సభ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఏలూరు జిల్లాలో అనేక పరిశ్రమలు స్థాపించి జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని మాధవ్ భరోసా ఇచ్చారని తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు చాట్రాతి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి తరలి వెళ్ళిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు,కొండపల్లి ప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, భీమిరెడ్డి సత్య వరప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పైడిమర్ల కోటిరెడ్డి, వీరంకి బాలు, ఊడ శ్రీనివాస్, కేతిరెడ్డి రాజకుమారి, లక్ష్మయ్య, మహిళలు తదితరులు ఉన్నారు.

# ఎస్టీల్లోని 35 తెగల సమగ్ర స్థితి గతుల కోసం కమిషన్ ఏర్పాటు





**– బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు ఎస్టీ ఉద్యోగుల సంఘం వినతి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**గిరిజనులుగా పిలవబడే ఆదివాసీల విద్య,వైద్య ,ఉపాధి, ఉద్యోగ, ఆరోగ్య,ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య, వైజ్ఞానిక,మీడియా, సేవా, సాంకేతిక,పరిశోధన, వ్యవసాయ, పారిశ్రామిక, వ్యాపార–వాణిజ్య,రక్షణ, బీమా,సంక్షేమ,తదితర రంగాల్లో వారి స్థితి–గతులపై సమాంతర సమగ్ర అధ్యయనం కోసం నిష్ణాతులైన న్యాయమూర్తుల సమూహంతో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ప్రధాన మంత్రిని కోరుతూ వ్రాసినలేఖ నకలును బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీ.వీ.యన్. మాధవ్‌కు అందజేసినట్లు అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం, బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.ఎస్టీల అక్షరాస్యత 50 శాతం కంటే తక్కువ ఉందని,ఉపాధి 40 శాతం కంటే తక్కువ ఉందని,బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇప్పటి వరకు పూర్తిగా భర్తీ కాలేదని,విభిన్న రంగాల్లో గిరిజనులు అత్యంత వెనుకబడి ఉన్నారని నాయకులు వివరించారు. విభిన్న రంగాల్లో గిరిజనుల వాస్తవ స్థితి గతులను తెలుసుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధినేతలైన ప్రధాన మంత్రి,ముఖ్య మంత్రులు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలని సంఘం కోరింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఎస్టీ ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా,ఎస్టీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి వీలుగా 5ఎకరాలకు పైగా భూమిని కేటాయించి ,సమావేశ మందిరాలతో కూడిన బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించాలని కోరారు.

**సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించాలి –** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అమ్మ క్రాంతి సావిత్రి బాయ్ పూలే జయంతి రోజు జనవరి 3ని జాతీయ మహిళా ఉపాధ్యాయునుల దినోత్సవంగా ప్రకటించి,ప్రభుత్వం వేడుకలు నిర్వహించాలని, అధ్యాపక వృత్తిలో ఉన్న ఉత్తమ మహిళలను గుర్తించి అవార్డులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం,బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు,జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, విభిన్న బహుజన సంఘాల నాయకులు డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, ద్రోణాదుల శ్రీనివాసరావు,జండా సుభాని,కొమ్మోజు శ్రీనివాసరావు,గుదే రాంబాబు,పాము రవీంద్ర నాథ్, దాసరి నాగేంద్ర కుమార్,రఘు నాయక్, శ్రీనివాస రావు నాయక్, తానికొండ రోహిత్ రాజా, తదితరులు పాల్గొన్నారు. కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్,మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ ను బహుజన నాయకులు కలిసి ద్విభాషా రాజ్యాంగ పుస్తకాలను ,ఎస్టీ సంఘం డైరీలను బహుకరించారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హామీ**

**– దువ్వ – ముద్దాపురం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**



**తణుకు మేజర్ న్యూస్ :** తణుకు నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసికెళ్లాలని కోరారు.దువ్వ నుంచి ముద్దాపురం గ్రామానికి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. రూ.1.50 కోట్లుతో మొదటి విడత ముద్దాపురం వరకు,రెండో విడతలో రూ.5 కోట్లుతో సీసీ రోడ్డు నిర్మాణంతోపాటు కోనాల వరకు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అటు అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.తణుకు నియోజకవర్గంలో ముద్దాపురం,కోనాల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుక ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. యూరియా కొరత లేకుండా కేంద్రంతో సంప్రదించి రైతులకు ఇబ్బందులులేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్, జల జీవన్ మిషన్ అమలుపై సమీక్ష



**ఏలూరుమేజర్ న్యూస్:** స్వచ్ఛ భారత్ మిషన్ అండ్ జల జీవన్ మిషన్ అమలు, నిర్వహణపై బుధవారం ఢిల్లీ నుంచి డిపార్ట్మెంటు ఆఫ్ డ్రింకింగు వాటరు అండ్ శానిటేషన్ సెక్రటరీ రాష్ట్రంలోని 16 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో జరుగుతున్న పనులకు సంబందించి డిడిడబ్ల్యూఎస్ సెక్రటరీ కి వివరించారు. జిల్లాలో 4,79,752 ఇళ్ళకు గాను ఆగస్టు 2019 నాటికి 2,56,892 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వగా,జలజీవన్ మిషన్ నందు 1,60,006 ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.మరో 62,854 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు.

జిల్లాలో 603 గ్రామములకు గాను 306 గ్రామములు హర్ ఘర్ జల్ గ్రామములుగా ధ్రువీకరిచబడ మైనదన్నారు. జిల్లాలో 4 ల్యాబ్ లకు 3 ల్యాబ్లు అక్రిడిటేషన్ అయివున్నాయి. జిల్లాలో 45 ప్రత్యేక గిరిజన గ్రామములో 2848 ఇళ్ళకు గాను 2396 ఇళ్ళకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మరో 452 కనెక్షన్లు డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అన్ని నీటి వనరులను ఫీల్డ్ యూసర్ యాప్ ద్వారా జియోటాగ్ చేయించి, ఫిజికల్ పురోగతిని ఎప్పటికప్పుడు ఐఎంఐఎస్‌లో పొందుపరచాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ఈ జి.త్రినాథ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** మండలం కే జగ్గవరం గ్రామ సచివాలయంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్, మాజీ సర్పంచ్ కూటమి నాయకులతో కలిసి మహిళలకు, రేషన్ హోల్డర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నాగబాబు మాట్లాడుతూ స్మాట్ కార్డుల వల్ల రేషన్ దుకాణాల్లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం లేకుండా డిజిటల్ కోడ్‌తో స్మార్ట్ కార్డు ఉంటుందని అన్నారు.రేషన్ వేగవంతంగా పంపిణీ చేయడానికి చాలా ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్డు ద్వారా రేషన్ రాష్ట్రంలో ఎక్కడైనా సులువుగా తీసుకెళ్లే మార్గం ఉంటుందని ప్రభుత్వం చేపట్టేస్మార్ట్ కార్డ్ వ్యవస్థను ప్రజలంతా ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కేతవరం సర్పంచ్ తడికలపూడి మాధవి, వెలిది గంగాధర్ రావు,చల్ల గుళ్ళరమేష్,ఉప్పల వెంకట నారాయణ,అగ్నిపర్తి పరాపతిరావు,కొముకూరు ఇందు,నాగ బత్తుల యాదయ్య,గ్రామ రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుదేశ పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి పెద్దలు పాల్గొన్నారు.

## వివాదాలకు తావులేని భూములు సేకరిస్తున్నాం

**– నాణ్యమైన పంటలు పండే భూములు సేకరించండి : జేసి**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** వివాదాలకు తావు లేని భూములను సేకరిస్తున్నామని భూ సేకరణ పటిష్టంగా జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద భూమి రికార్డులను బుధవారం ఆమె పరిశీలించారు. భూములకు సంబంధించిన ప్రతి రికార్డుని క్షుణ్ణంగా పరిశీలించి కావలసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.వివాదాలు లేని భూములను సేకరించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన పంటలు పండేవి రెండు పంటలకు నీళ్లు అందే భూములు ఎల్‌టిఆర్‌కు సంబంధం లేనివి సేకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గిరిజనేతరుల భూములకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించిన తరువాతే నిర్వాసితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఆర్ అండ్ నిర్వాసితులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని అన్నారు.గిరిజననేతరులకు అన్ని రికార్డులు పట్టాలు హక్కులు ఉన్న వాటిని సేకరిస్తున్నామన్నారు. గ్రామసభ ఆమోదం తర్వాతే భూ సేకరణ జరుగుతుందన్నారు. ఎవరు ఇటువంటి అపోహాలు పడవద్దని అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించడం జరిగిందన్నారు. జంగారెడ్డి గూడెం ఆర్డీవో ఎంవి రమణ, జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ, తహసిల్దార్ చలపతిరావు, ఎంపీడీవో కుంజా జ్యోతి, డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్,ఎస్సై ఉమా మహేశ్వం రావు తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో ఆర్‌టిఓ కృష్ణారావు భేటీ



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ ఛాంబర్ నందు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని డిటిఓ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుభాకాంక్షలు తెలుపుతూ, పాఠశాల బస్సులన్నీ ఫిట్నెస్‌గా ఉండేలా తనిఖీలు నిర్వహించాలన్నారు. రహదారుల భద్రతకు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా జిల్లా రవాణా అధికారిగా కె.ఎస్.ఎం.వి కృష్ణారావు పదవి బాధ్యతలు చేపట్టారు. వీరిని ఏలూరు జిల్లా నుండి బదిలీపై పశ్చిమగోదావరి జిల్లాకు నియమించడం జరిగింది. ఇంతకుముందు డిటిఓగా పనిచేసిన ఉమామహేశ్వరరావు గత నెల 31న పదవీ విరమణ పొంది ఉన్నారు.

# తేర ప్రసాద్ మాష్టర్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**ఏలూరు,మేజర్ న్యూస్** :తేర ప్రసాద్ మాష్టర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.గురు ,శుక్రవారల్లో విజయవాడలోని జేకన్వెన్షన్ సెంటర్‌లో ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో విద్యా శాఖ ఉన్నతాధికారులతో జరిగే సమావేశంలో తేర ప్రసాద్ పాల్గొంటున్నారు. 5వ తేదీన సిఎం,ఇతర మంత్రుల ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో అవార్డు అందుకోనున్నారు. కాగా ఆయన ఫిలాసఫీ చదివి సుమారు 32 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తున్నారు ప్రస్తుతం ఏలూరు మండలం మానూరు గ్రామంలో యం.పి.పి.యస్ స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు,దివంగత ఏలూరు బిషప్ జాన్ ములగాడ చే ఆర్.సి.యం సంస్థ ద్వారా 1994 సంవత్సరం లో భీమడోలు మండలం పెద్ద లింగంపాడులో ఆర్.సి.యం. స్కూల్ నందు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఆ స్కూల్ నందు 28 సంవత్సరాలు, ఉంగుటూరు మండలం పందిరెడ్డి గూడెం యం.పి.పి స్కూల్ నందు 3 సంవత్సరాలు పనిచేస్తున్న తరుణంలో మండల స్థాయి,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. ఇంకా సుమారు జిల్లా ,రాష్ట్ర స్థాయిల్లో వివిధ రంగాల్లో 13 అవార్డులందు కున్నారు.కుటుంబ సభ్యులందరూ ఉపాధ్యాయ వృత్తిలోనే ఉండి విద్యావ్యవస్థకు అనేకమైన సేవలను అందిస్తున్నారు. వీరి సతీమణి సునంద కుమారి మాదేపల్లి యల్.యఫ్.యల్ స్కూల్ నందు హెచ్.యమ్.గా, వీరి తమ్ముడు డాక్టర్ తేర రాజేష్ సర్ సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాలలో యం.బి.ఎ.ఆచార్యులుగా పనిచేస్తున్నారు, అనురాధ రాజేష్ సెయింట్ థెరీసా గరల్స్ హైస్కూల్ నందు టీచర్‌గా పనిచేస్తున్నారు.

## 3 నుండి శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి తిరు పవిత్రోత్సవములు





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక చిన్న గోపురంగా పిలవబడే శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి తిరు పవిత్రోత్సవములు మూడో తేదీ నుండి ఏడవ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి తెలిపారు, ప్రతిరోజు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ స్వామి వారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు కాగలరని కమిటీ తెలిపారు,

## జిల్లా కలెక్టర్‌తో సాంఘిక సంక్షేమ అధికారిణి అరుణ్ కుమారి భేటీ



భీమవరంమేజర్ న్యూస్ : కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని బుధవారం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిగా పదోన్నతి పై వచ్చిన ఎన్.వి అరుణ్ కుమారి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. అన్ని వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చిన్న, చిన్న సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలన్నారు. వసతి గృహాలలో చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రకాశం జిల్లా కొండపి లో సహాయ సాంఘిక సంక్షేమ అధికారిగా పనిచేస్తున్న ఎన్.వి అరుణ్ కుమారి ని పదోన్నతిపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంలో సూపరింటెండెంట్ ఎస్.సత్యనారాయణ, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు రామాంజనేయ రాజు, సీలం రాజశేఖర్ రెడ్డి, హెచ్ డబ్ల్యు ఓ ఎం.రత్నరాజు, సిహెచ్ భానుమణి, సిబ్బంది డి.ఎస్.డి.ఓకి శుభాకాంక్షలు తెలిపారు.

# నవరసపురం, మాధవాయపాలెంలో పొలం పిలుస్తోంది




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని నవరసపురం,మాధవాయపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి అడబాల జ్యోషిలా మాట్లాడుతూ నీట మునిగిన పొలాలలో నీరు తీసిన వెంటనే 20 కేజీల యూరియా, 10 కేజీల పోటాష్ ఎరువులు వేసుకోవాలని సూచించారు. వరిలో సస్యరక్షణ చర్యల గురించి తెలియజేశారు. పంట నమోదు,ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు విజయ హన్నా, మల్లుల వెంకటేశ్వరరావు, చొప్పల ప్రేమ్ కుమార్,జూట్ శ్రీనివాస్,ఈ దా కృపాదానం సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది జ్యోతి,పెద్దింట్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన




కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్: రైతులు పశువుల దోమల, ఈగలు నుండి సోకే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్.బి.ఆర్. శ్రీనివాస్ పరింపూడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఒచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగలు దోమలు వల్ల లంపి స్కిన్ వైరస్, ప్రోటోజోవల్ వ్యాధులు సంక్రమిస్తే బలహీనంగా ఉండే పాలు దిగుబడి తగ్గుతుందని తెలిపారు. ఖరీఫ్ ఎదుర్కొంటున్న వ్యవసాయం పశు సంవర్ధక ఉద్యానవనం పశుగ్రాసం పొలాలను రైతులతో కలిసి సందర్శించారు అనంతరం రైతులకు బస్సు కిసాన్ క్రెడిట్ కార్డు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయకులు సతీష్ ,ఆర్టికల్చర్ సంచాలకులు సత్యనారాయణ, నాగలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రజలకు ఎంతో ఆనందం ఇస్తుంది



**కైకలూరు, మేజర్ న్యూస్,** శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సూచనలు మేరకు కైకలూరు మండలం రాచపట్నం గ్రామ సచివాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డ్ పంపిణీ చేయడం జరిగింది. కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ వ్యవస్థలను సైతం మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల అమలును పారదర్శకంగా అమలు చేయడా నికి చర్యలు చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లూరి మంగారావు,టిడిపి నాయకులు జక్కుల విజయకుమార్, బత్రాజు రాజేష్, విఆర్ఓ బాబి, సెక్రెటరీ శ్రీవిద్య, మహిళా పోలీస్ లలిత కుమారి, గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వీసులో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కె.వి.ఎస్ నాగలింగాచార్యులు పదవి విరమణ సందర్భంగా భీమవరం మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ప్రైవేటు కల్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంలో జెడి నాగ లింగాచార్యులను కలెక్టర్,జాయింట్ కలెక్టర్లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ,దుశ్శాలువాతో సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాకు ఆక్వారంగం ఎంతో ముఖ్యమైనదని,గత సంవత్సరంగా మత్స్య శాఖ కార్యక్రమాల్లో ఏ విధమైన లోటుపాట్లు రాకుండా సమర్థవంతంగా నాగలింగాచార్యులు సర్వీసును అందజేశారని కొనియాడారు. మత్స్యకారులకు కొత్త కొత్త శిక్షణలు, సీవీడ్ శిక్షణను అందించడంలో కృషి చేశారన్నారు.33 ఏళ్ల సర్వీసులో మత్స్య శాఖకు ఎంతో ఉత్తమమైన సేవలను అందించిన సమయంలో తోడ్పాటునందించిన వారి తల్లి రాజరాజేశ్వరి, వారి భార్య సహకారం ఎంతో గొప్పది అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈమధ్య జిల్లాలో కష్టపడి పని చేసే కొంత మంది అధికారులు పదోన్నతి లేదా వయోపరిమితమై పదవి విరమణ కారణంగా సర్వీసులను పొందలేకపోవడం బాధాకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి అయ్య నాగరాజు, జాయింట్ డైరెక్టర్లు లాల్ మహమూద్, సురేష్, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ యాకూబ్ భాషా, జిల్లా మత్స్య కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మైల వసంతరావు, ప్రాన్ అసోసియేషన్ సెక్రటరీ సుబ్బరాజు, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల గణపతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానికవనువులమ్మ గుడి వద్ద ఉన్న బాల గణపతి మండపం లో వినాయకుడిని బుధవారం మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకీ రామ్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సాంప్రదాయంగా శాలువతో సత్కరించారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కొత్తపల్లి అభిమానులు పాల్గొన్నారు.

# 6 నుండి 4వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు

**– 12 చిత్రాలు ఎంపిక : మాజీ ఎంపి చేగొండి వెల్లడి**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఈనెల 6వ తేదీ నుంచి పాలకొల్లులో ప్రారంభం అయ్యే 4 వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల్లో 12 చిత్రాలు ఎంపికైనట్లు మాజీ ఎంపి చేగొండి హరరామ జోగయ్య చెప్పారు. ఆయన నివాసంలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తీరం చేరని కెరటం, చివరి శ్వాస, పదిలం, మమ్మీ మహాలక్ష్మి, సైబర్ స్లేవరీ, నీ కోసం, సమతుల్యం, దియా, సరిహద్దు, మార్పు నీకోసం కాదు రేపటి కోసం, 733, బాలిగాడు చిత్రాలు ఎంపికైనట్లు చెప్పారు. మరో 6 చిత్రాలు ప్రత్యేక జ్యూరీ ప్రదర్శన కు ఎంపికైనట్లు చెప్పారు.మధులిక,చిన్ని మనసులు, మైత్రి, దేశానికి రైతే ప్రాణం, కనిపించని త్యాగం, జయహో ఎంపికైనట్లు చెప్పారు. ప్రదర్శనలు రామచంద్ర గార్డెన్స్‌లో ఉంటాయని,ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు బి గోపాల్, సినీ నిర్మాతలు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ,చెరుకూరి శ్రీనివాస్ రాజులకు జీవిత సాఫల్య పురస్కారాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు పాల్గొంటారని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ చెప్పారు. ఇంకా కమిటీ ప్రధాన కార్యదర్శి , డా కెవిఎస్పివిఎన్ వర్మ, డా కె రాంప్రసాద్, గుడాల హరిబాబు,చవాకుల నరేష్ బాబు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలకు సిద్ధపడుతున్న హీల్ అంధ విద్యార్థులు

**– ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి వెల్లడి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** గత నెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో నిర్వహించబడిన 14వ జాతీయ స్థాయి పారా ఒలింపిక్స్-2025 జూనియర్ ,సబ్ జూనియర్ పోటీలలో మండల పరిధి తోటపల్లిలో గల హీల్ పాఠశాల అంధ విద్యార్థుల బృందం వివిధ అంశాలలో తమ ప్రతిభను కనబరిచి,పలు పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధపడుతున్నారని హీల్ ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూనియర్స్ విభాగంలోజాలా వరలక్ష్మి డిస్కస్ త్రో,లాంగ్ జంప్,చింతల ప్రవీణ్ 200మీటర్ల పరుగు పందెం, సబ్ జూనియర్ విభాగంలో సిహెచ్ హరి లాంగ్ జంప్, 200 మీటర్ల పరుగు పందెం,సిహెచ్ రోహిత్, జావాలిన్ త్రోలో రజిత పతకాలు సాధించగా, 100 మీటర్ల పరుగు పందెంలో కాంశ్య పతకం సాధించిన్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమంలో హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్, అంధ పాఠశాల ఇంచార్జ్ కె.అబ్రహం, కోచ్ ఎ. శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఇంచార్జ్ ఎస్. నాగరాజు తదితరులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# బెత్లహేంపేటలో పాస్టర్ల సమావేశం



పాలకొల్లు ,మేజర్ న్యూస్: క్రైస్తవ విశ్వాసానికి ప్రామాణికానికి బైబిల్ ,అయితే ఇటీవల లైన్స్ కమ్యూనిటీ హాల్‌లో అమ్మ తేజ అనే పాస్టర్ తైలాభిషేకం అరటిపళ్ళు ఇచ్చి క్రైస్తవ సేవకుల సంఘాలను గడిబిడి చేస్తున్నారని, తెలుగు క్రైస్తవ సంఘాల పరిరక్షణ సమితి అధ్యక్షులు సనమండ ఎబినేజర్ అన్నారు, అందుకే ఇటీవల వారిని అడ్డుకోవడం జరిగింది.ఐదో తేదీ శుక్రవారం అడబాల గార్డెన్స్ నందు ఇస్సాక్ పాస్టర్ నిర్వహించే తైలాభిషేకాలను నరసాపురం మండలంలో గల తొమ్మిది క్రైస్తవ సంఘాలు పాస్టర్లు, పాలకొల్లు నియోజకవర్గ పాస్టర్లు దుర్బోధకులను అడ్డుకోవడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టామని, ఆదివారం మాత్రమే ఆరాధన చేయాలని, తైలాభిషేకం పేరుతో ఒకచోట మంగళవారం ఒక చోట బుధవారం మరొక చోట శుక్రవారం చేస్తున్నారని, దీనివల్ల ఆదివారం ప్రార్థనలకు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని అన్నారు. ప్రాంతీయ భేదాలు లేవని తెలుగు క్రైస్తవ సంఘాల పరిరక్షణ సమితి అధ్యక్షులు సనమండ ఎబినేజర్ అన్నారు,

# దేవాలయానికి చైర్మన్ పదవి పూర్వజన్మ సుకృతం కే నాగరాజు





**ఉండి,మేజర్ న్యూస్ :** దేవాలయాలకు చైర్మన్ పదవి చేయాలంటే పూర్వజన్మ సుకృతం ఉండాలని ఎంతో పవిత్రమైన ప్రసిద్ధిగాంచిన శివాలయానికి దోనేపూడి రాఘవ చైర్మన్ బాధ్యతలు వహించడం అభినందనీయమని ఉండి మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారం శ్రీ పార్వతీ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా దోనేపూడి రాఘవవ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మండల పార్టీ అధ్యక్షులు కరిమేరక నాగరాజు నడుమ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కరిమెరిక నాగరాజు మాట్లాడుతూ ఎన్ ఆర్ పి అగ్రహారం శివాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు తెలిపారు. మొగల్తూరు రాజులు శివలింగాన్ని తీసుకొని అగ్రహారం మీదగా వెళ్తున్న తరుణంలో కాసేపు స్వేద తీర్చుకోవడం కోసం శివలింగాన్ని ఇక్కడ పెట్టడం జరిగిందని ఆ తర్వాత ఆ లింగాన్ని తీసుకు వెళ్లేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ శివలింగం కదలక పోవడంతో ఇక్కడే వదిలి వెళ్లిపోయారని శివుడు ఇక్కడ స్వయంభుగా వెలిచారని చరిత్ర చెబుతుందని వారు తెలిపారు. ఇటువంటి మహా పుణ్యక్షేత్రమైన ఈ శివాలయ చైర్మన్‌గా రాఘవ ఎన్నిక కావడం వారి పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయ చైర్మన్ రాఘవ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 'సూర్య' కథనానికి స్పందన

**– హై టెన్షన్ విద్యుత్ తీగల ప్రమాదంపై స్పందించిన అధికారులు**





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని వి.అంకంపాలెంలో హైటెన్షన్ విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉంది అనే శీర్షిక "సూర్య దినపత్రిక"లో మంగళవారం ప్రస్తుతమయింది. ఈ కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గ్రామంలోని శిథిలమైన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ తీగలను తొలగించి కొత్త వాటిని అమర్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా నూతన విద్యుత్తు లైను ఏర్పాటు చేశారు. సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అహ్మద్ ఖాన్, ఏ ఈ నాగశేషుడు, ఎల్ ఐ వెంకటేశ్వరరావు, లైన్మెన్ సత్యనారాయణ లు బుధవారం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యలపై స్పందించిన సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సూర్య రిపోర్టర్‌కు, తమ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ దయతో అభివృద్ధి సాధిద్దాం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** బలుసులమ్మ అమ్మవారి వారి ఆశీస్సులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం బలుసులమ్మ అమ్మవారి దసరా మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దసరా అన్నదానం నిమిత్తం 9,116 రూపాయలను విరాళంఇచ్చారు. భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం కన్వీనర్ ఈతకోట తాతాజీ మాటాడుతూ బలుసులమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా జరిగే దసరా ఉత్సవాలలో భక్తులు బలుసులమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలుసులమ్మ ఆలయ నిర్వాహకుడు రంగం అంజిబాబు, తోట రాజా, పాలూరి వెంకటేశ్వరరావు, నీలం సురేష్, కాళ్ల గోపికృష్ణ, పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, రాంబాబు, కళ్యాణ రామచంద్ర రావు, నిమ్మకాయల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు దారి పరిశీలన



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** గ్రీన్ ఫీల్డ్ హైవే(365 బిజీ) జాతీయ రహదారి నందు భూములు కోల్పోయిన రైతులు తమ పంట పొలాల్లోకి వెళ్లే దారి మార్గాన్ని నిర్మించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.బుధవారం కలెక్టర్ వెట్రి సెల్వ ఆదేశాల మేరకు కొయ్యలగూడెం తాసిల్దార్ ఎన్. నాగరాజు గ్రీన్ ఫీల్డ్ హైవే మేనేజర్. సల్మాన్ అన్సారి ఇంజనీర్లు రవికుమార్ ,సాయినాథ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే .శ్రీనివాస్‌తో ఎర్రంపేట ,కన్నాయిగూడెం, పొంగుటూరు తదితర ప్రాంతాలలో , రైతులతో పర్యవేక్షించారు తదుపరి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్ని శ్రీనివాస్ , రెవెన్యూ అధికారులు, సర్వేయర్,లు భూములను కోల్పోయిన రైతులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనకు తరలిన బిజెపి శ్రేణులు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఏలూరు పర్యటన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు నూజివీడు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బుధవారం ఉదయం ఏలూరులో జరిగే శోభాయాత్ర,విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగిందని బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి తెలిపారు.నూజివీడు పట్టణం నుంచి నాయకులు, పార్టీ కార్యకర్తలు షుమారు 150 మందికి పైగా ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలలో పార్టీ శ్రేణులు తరలి వెళుతున్నట్లు నాగరాణి తెలిపారు.ఏలూరు తరలివెళ్లిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, ఎస్.వసుంధరదేవి, జిల్లా కోశాదికారి, కార్యక్రమ ఇంచార్జ్ మాటూరి రవికాంత్,బిజెపి సీనియర్ నాయకులు వై.ఎస్.దొరై,ఎం. రాజశేఖర్,కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్,జిల్లా నాయకులు మాగంటి వాసు, అంబటి మల్లేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపాటి లీలా విజయ జ్యోతి,విజయలక్ష్మీ,దూస సత్య నారాయణాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్ దద్దనాల రవికిశోర్, పార్టీ నాయకులు సూర్య ప్రకాష్ కుమార్,బోను అవినాష్,గుత్తి రాము,షేక్ రఫీ,బూత్ కమిటీ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు తదితరులు వున్నారు.

## వసంత్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభం



**ఏలూరు, మేజర్ న్యూస్:** మాడ్నో వసంత్ ఆర్గానిక్స్ ద్వారా దశాబ్దాలుగా ఏలూరు ప్రజల నమ్మకాన్ని చూరగొన్న అధినేత కె.వసంత్ సాహిత్ నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్థానిక ఆంధ్ర హాస్పిటల్ రోడ్డులో నూతనంగా ఉదయం ప్రారంభించారు. ఎంతో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని వ్యాపారవేత్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ఖాతాదారుల అభిమానాన్ని నమ్మకాన్ని పొందడం అంత సులువైన విషయం కాదని, ఈ విషయంలో కె వసంత్ సాహిత్ ను పలువురు వ్యాపారస్తులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. షాపు అధినేత కె వసంత్ సాహిత్ మాట్లాడుతూ ఖాతాదారులు ఇచ్చిన ప్రోత్సాహమే తాను వ్యాపారాన్ని ప్రారంభించడానికి దోహద పడిందన్నారు. ఇదే షాపులో ఆర్గానిక్ ఐస్ క్రీమ్‌లు దొరుకుతాయి. అన్నీ కలిపి ఒకే షాపులో దొరకడం ఏలూరులో ఇదే ప్రథమం అని తెలిపారు.వాఫిల్స్,శాండ్విచెస్, మిల్క్ షేక్స్, నూడుల్స్, బోబా మాక్టెయిల్స్ మొదలైన ఫుడ్ ఐటమ్స్‌లో అనేక రకాలు మావద్ద లభిస్తాయని తెలిపారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి ఆధ్వర్యంలో జనసేనలో చేరిన వైసీపీ నేతలు



**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి చేస్తున్న సేవలను గుర్తించి యువకులు గ్రామస్థాయిలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు ముందుకు వస్తున్నారని రాష్ట్ర విప్,బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుల్లా బాబి అధ్యక్షతన దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెంటపాడు గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా కండువా వేసుకుని జనసేన పార్టీ లోకి 50 మంది కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనతో విసిగి వేసారిన యువకులు ప్రజా నాయకులు నేడు గ్రామస్థాయిలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న అభ్యుదయ ప్రగతికి దాసోహమై పార్టీలో చేరుతున్నారని అన్నారు.

# చెత్త పై సంపద సృష్టించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి అనురాధ**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** తడి చెత్త పొడి చెత్త తో సంపద సృష్టించాలని జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ తెలిపారు. మండలంలోని దొరమామిడి గ్రామంలో వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ అనురాధ మాట్లాడుతూ ఇంటి వద్దనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వస్తువులు వంటివి ఏమీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు వర్మీ కంపోస్ట్ పై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వేరుచేయాలని చెప్పారు. ఆమెతోపాటు స్థానిక పంచాయతీ కార్యదర్శులు దుర్గారావు, దేవ ప్రియుడు తదితరులు ఉన్నారు.

# వాడిగా వేడిగా పెనుమంత్ర మండల సర్వసభ్య సమావేశం

**- పలు సమస్యలపై ఘాటైన చర్చలు**

**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు**



**పెనుమంత్ర,మేజర్‌న్యూస్:** పెనుమంత్ర మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది, మండల ప్రజల సమస్యలు, అధికారుల నిర్లక్ష్యం, అభివృద్ధి అంశాలపై ప్రజాప్రతినిధులు, నాయకులు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పీహెచ్‌సిలలో డెలివరీలు తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు, మండలంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీలు గణనీయంగా తగ్గిపోవడంపై సభ్యులుఆందోళన వ్యక్తం చేశారు. తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులు కోరారు. విద్యుత్ సమస్యలపై మండిపడ్డ సర్పంచ్ విద్యుత్ సమస్యలు తరచూ తలెత్తుతున్నా పరిష్కారం లేకపోవడంపై గ్రామ సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ శాఖ రైతులకు అవసరమైన సమయంలో వ్యవసాయ అధికారులు అందుబాటులో లేరని రైతు సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు.

కుక్కల సమస్యపై విన్నపం ..గ్రామాల్లో కుక్కల సమస్యను అదుపులోకి తెచ్చేందుకు పశువైద్య శాఖ చర్యలు తీసుకోవాలని అనేక మంది నాయకులు విన్నవించారు. స్మశానవాటికలు డంపింగ్ యార్డులుగా మారాయి స్మశానవాటికలను చెత్త డంపింగ్ యార్డులుగా వాడుతున్న దుర్వినియోగంపై గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరిత పరిష్కారం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.త్రాగునీటి చెరువులకు నిధులు మహర్దశ నిధులు మంజూరైన విషయాన్ని అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

## పలు ఎక్స్ప్రెస్ రైళ్లకు తాడేపల్లిగూడెంలో హాల్ట్ ఇవ్వాలి



**తాడేపల్లిగూడెం/సికింద్రాబాద్ మేజర్ న్యూస్ :** సికింద్రాబాదులో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయంలో జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టెటివ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశ వివరాలు జడ్.ఆర్.సి.సి. మెంబర్, తాడేపల్లిగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవి అగర్వాల్ తెలిపారు. ఈ సమావేశానికి జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ అధ్యక్షత వహించారు. పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ,ఈటెల రాజేందర్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ బాలయ్య, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఇతర సభ్యులు హాజరయ్యారన్నారు.ఈ సమావేశంలో మన ప్రాంతానికి సంబంధించిన, రైల్వేకి అభివృద్ధి సంబంధించిన వినతులు మీద సానుకూలంగా స్పందించారన్నారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో గరీబ్ రద్,పూరి-ఓఖా, భావ నగర్, విశాఖ షిర్డీ, సంబల్పూర్ నాందేడ్, తిరుపతి హౌరా, వందే భారత్, విల్లుపురం ఖరగపూర్ ట్రైన్స్‌కు హల్ట్ ఇవ్వాలని కోరామన్నారు.

## పేద విద్యార్థికి బిఎస్సార్ ఆర్థిక సహాయం



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్ :** పేదరికంతో ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థినికి టిడిపి నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్),వారి 10వ తరగతి స్నేహితులు కలిసి రూ 1లక్ష 86వేల 500 ఫీజు కట్టి అండగా నిలిచారు.ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో కైకలూరు పట్టణానికి చెందిన ముంత ప్రసాద్ కుమార్తె భవ్య మానస ఏలూరు ఆశ్రమం కాలేజ్ నందు ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకోవడం జరిగింది. విద్యార్థిని కుటుంబం ఆర్థికంగా అంతంత మాత్రం ఉండటంతో తండ్రి ముంత ప్రసాదు తనతో 10వ తరగతి చదువుకున్నటువంటి 1989-1990 స్నేహితులను ఆశ్రయించడంతో బి.ఎస్.ఆర్ తోపాటు పెరుమాళ్ళ మురళీకృష్ణ,తెంటు సతీష్, పళ్లెం సతీష్ మరియు తదితర స్నేహితులు స్పందించి కాలేజీలో కట్టవలసిన రూ 1లక్ష86వేల 5 వందలు ఫీజు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్సార్ మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డు కాకూడదనే తలంపుతోనే ఈ ఫీజు కట్టడం జరిగిందన్నారు. బుధవారం మండలంలోని లోకుమూడి బిఎస్ఆర్ ఆక్వా షాప్ కార్యాలయం నుండి విద్యార్థిని మానస తన చదువుకు సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే ఆరిమిల్లి

**- 66 మందికి రూ. 35.91 లక్షలు సీఎం సహాయ నిధి అందజేత**



**తణుకు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తణుకు నియోజకవర్గంలోని 66 మంది లబ్ధిదారులకు రూ. 35.91 లక్షల విలువైన చెక్కులను బుధవారం బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం, వైద్యానికి పెద్ద పీట వేస్తూ వైద్యం అందడం లేదని ఎవరు నిరాశ చెందకుండా ఉండేలా ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని దీంతోపాటు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం అండగా ఉండే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. తణుకు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రూ. 4.50 కోట్లు మేర సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నేతలు ప్రజానాయకులుగా మారి సమస్యలు పరిష్కరించాలి





- పోలవరం పూర్తికి కేంద్రం సహకారం
- ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి
- స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి ఆర్థిక స్వావలంబనను కాపాడాలి
- ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** బిజెపి నేతలు ప్రజానాయకులుగా మారి ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సారథ్యం యాత్రలో భాగంగా ఏలూరులోని క్రాంతి కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు జిల్లా కార్యకర్తలు శోభాయాత్రలో బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందుతోందని,ఆ స్ఫూర్తితోనే తాము సారథ్యం యాత్ర నిర్వహిస్తున్నామని మాధవ్ తెలిపారు. ప్రతి జిల్లాలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని,కార్యకర్తలు సిద్ధాంతాల భూమికపై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలోనూ బిజెపిని బలమైన పార్టీగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల ఇంటికి వచ్చారని, ఈ విషయాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అపక్రమ సమస్యలను పరిష్కరిస్తుందని, పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆక్వా ఎగుమతులకు చర్యలు తీసుకుంటామని,ఆక్వా రంగానికి ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం ఆలోచిస్తున్నామని ఆయన వివరించారు.ప్రజలు స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి, ఆర్థిక స్వావలంబనను దెబ్బతీసేవారికి బుద్ధి చెప్పడానికి స్వదేశీ ఉద్యమం చేపట్టాలని మాధవ్ పిలుపునిచ్చారు. ఏ అవకాశం వచ్చినా ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతా రామాంజనేయ చౌదరి, నిర్మల కిషోర్,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న ,మారుతీ రాణి తదితరులు ప్రసంగించారు.ఈ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి భారీ ఎత్తున కార్యకర్తలు,నాయకులు స్వచ్ఛందంగా తరలిరావడంతో క్రాంతి కళ్యాణమండపం కిక్కిరిసింది. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనకు మంచి స్పందన రావడంతో బిజెపి శ్రేణులలో ఉత్సాహం నింపింది.

# మాధవ్ పిచ్చి ప్రేలాపనలు మానుకోండి

- విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటం చేసింది కమ్యూనిస్టులు మాత్రమే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :**విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటాలు చేస్తుంది కమ్యూనిస్టు పార్టీలు, వామపక్ష ప్రజాసంఘాలు మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము నందు డేగా ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ అంశంలో కమ్యూనిస్టులు, వామపక్ష కార్మిక సంఘాలపై విషం చిమ్మే ప్రయత్నాలు మానుకోవాలని,లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

32 మంది ఆత్మబలిదానం, 42 మంది ప్రజాప్రతినిధుల రాజీనామాతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చిందననే విషయాన్ని మాధవ్ గుర్తుంచు కోవాలన్నారు.మోడీ, అమిత్ షా విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని విమర్శిం చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడం చేతకాక వామపక్ష కార్మిక సంఘాలు, కమ్యూని స్టులపై నెపం నెడుతున్నారని మండిపడ్డారు. ప్లాంటుకు రూ.11,400 కోట్లు కేటాయించామని కేంద్ర ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి కుమారస్వామి ప్రకటించారని, వాటిలో రూ.500 కోట్లు జీఎస్టీలకు చెల్లించారని మిగిలినవి పాత అప్పులకు జమ చేశారని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ విశాఖ ఉక్కు పై అవగాహన లేనితో మాట్లాడుతూ పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం సరైనది కాదని,తన వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో కమ్యూనిస్టుల, ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కుముదవల్లి కాదది కల్పవల్లి

- సొసైటీ ప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్ర మంత్రి వర్మ,ఎంపీ పాకా



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** కుముదవల్లి గ్రామానికి పాలకోడేరు మండలం లోనే కాదు పశ్చిమగోదావరి జిల్లా లోనే మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని,కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ అన్నారు. కుముదవల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణస్వీకారం చేసారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి, ఎంపీ మాట్లాడుతూ కుముదవల్లి నుంచి స్వతంత్ర పోరాటంలో పాల్గొని వీర మరణం పొందిన వారు ఉన్నారు, జైలు శిక్ష అనుభవించిన వారు ఉన్నారు అని గుర్తు చేశారు.ఈ గ్రామం నుంచే పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులు పొందిన పారిశ్రామికవేత్త బి వి రాజు కూడా ఉండటం గ్రామస్తులకు గర్వకారణంగా అన్నారు.ఎంతో చరిత్ర కలిగిన కవి వీరేశలింగం గ్రంథాలయం ఉండటం గ్రామానికి ఆభరణంగా భాసిల్లుతోందన్నారు. బుద్ధుని విపశ్యన ధ్యాన మందిరం కూడా ఇక్కడే ఉందన్నారు.ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ గ్రామం లోని సొసైటీ కి చైర్మన్ గా ఎంపికైన బుద్ధరాజు బలరామకృష్ణంరాజు రైతులకు మరిన్ని సేవలు అందించి, గ్రామాన్ని మరింత ప్రగతిపథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవంలో బి జె పి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు , ఉండి ఎ ఎం సి డైరెక్టర్ శీలం లక్ష్మీ పార్వతి పాలకోడేరు సొసైటీ చైర్మన్ కొత్తపల్లి నాగరాజు పశ్చిమ డెల్టా నీటి సంఘ చైర్మన్ కునాధ రాజు మురళి కృష్ణంరాజు కుముదవల్లి సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంలో భాగంగా స్థానికమ ండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు అవగా హనా సదస్సు ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కార్యక్రమంలో పిల్లలు దత్తత, బాల్య వివాహ నిరోధక చట్టంపై జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నెహెమియా వివరించారు. మహిళల్లో సంభవించే సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై రొమ్ము క్యాన్సర్ వ్యక్తిగతంగా నిర్ధారించుకోవడం ఎలా అన్న విషయాలుపై ఎం ఎల్ హెచ్ పి కుసుమ వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ యన్ పద్మావతి లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరము అని, లింగ వివక్షత, చట్టలపై అవగాహనా కల్పించారు. సూపర్వైజర్ సి హెచ్ దుర్గ భవాని లైంగి క నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టంపై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో బి పి సి యం తేజ బాబు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి అందజేసిన టిడిపి నేత రామరాజు



**నరసాపురం,మేజర్న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన ఆకన శ్రీనివాస్కి సిఎంఆర్ఎఫ్ చెక్కును రూ.49,046/-ను టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపాలెం సర్పంచ్ బందెల ఎలీషా , సిరిగినీడి రాజ్యలక్ష్మి, జనసేన,టిడిపి,బిజెపి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సేవలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** భవిత శిక్షణ కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ వారు వాణి సౌజన్యంతో త్రికాల చెన్న బుధవారందివ్యాంగుల పిల్లలకు ప్రత్యేక విద్యకు అవసరమైన ఫిజియోథెరపీ బాల్స్, స్నాక్స్, విద్యా సామాగ్రి మొదలగు పిల్లలకు అందజేసి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్ల ఉన్న తల్లిదండ్రులు జీవనాధారం కష్టంగా ఉన్నందువలన వాళ్ల కాళ్లపై వాళ్ళ జీవిం చడానికి స్వయ ఉపాధి కల్పించడానికి దాతలు సహాయ సహకా లు అందించినట్లయితే దివ్యాంగుల పిల్ల జీవితాల్లో వెలుగులో ని ంపిన వారేమ అవుతామని ఎవరైనా దాతలు సహాయం అందిం చాలనుకుంటే ఫోన్ 9133304555 ద్వారా సంప్రదించాలన్నారు.

## ఇద్దరు సిఐలకు డిఎస్పిలుగా పదోన్నతి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 8 మంది సీఐలకు డిఎస్పీలుగా ఉద్యోగ ఉన్నతి లభించింది. రాష్ట్ర పోలీసు కార్యాలయం నుండి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు ఇందులో భాగంగా ఏలూరు రేంజ్ కు చెందిన ఇద్దరు సిఐలు ఈ ఉద్యోగ ఉన్నతి పొందారు ఏలూరు రేంజ్ లో ప్రస్తుతం పని చేస్తున్న పి శ్రీనివాస్ అలాగే ఇదే రేంజ్లో పనిచేస్తున్న పి ఈశ్వరుడు ఈ ఉద్యోగం ఉన్నతి పొందారు. వీరిని రాష్ట్ర పోలీస్ కార్యాలయం మంగళగిరిలో రిపోర్ట్ చేయాలని సూచించారు.